నిరుపయోగంగా ఫంక్షన్‌హాల్

- రూ.40 లక్షలతో నిర్మాణం
- ఫర్నిచర్ లేక పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్న ప్రజలు
- నిర్వహణ బాధ్యతలు గాలికి..


ఫంక్షన్ హాల్ వద్ద పగలగొట్టిన మద్యం సీసాలు


రుద్రూర్ మండల కేంద్రంలో నిర్మించిన ప్రభుత్వ ఫంక్షన్ హాల్

రుద్రూర్ : మండల కేంద్రంలో నిర్మించిన ప్రభుత్వ ఫంక్షన్ హాల్ నిరుపయోగంగా మారింది. నిరుపేదలు అతి తక్కువ ఖర్చుతో శుభకార్యాలు జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు. అప్పటి అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తొలుత రూ.30 లక్షలు కేటాయించారు. కానీ నిధులు సరిపోకపోవడంతో మరో రూ.10 లక్షలు అదనంగా మంజూరు చేశారు. ఈ నిధులతో ఫంక్షన్ హాల్‌ను సుందరంగా నిర్మించారు. పక్కనే రైతు వేదిక కూడా ఉండడంతో రైతు వేదిక సభ్యుల సమన్వయంతో శుభకార్యాలు నిర్వహించుకోవాలని ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, అప్పటి స్పీకర్ పోచారం గ్రామస్తులకు సూచించారు. అవసరమైన ఫర్నిచర్‌ను మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సమకూర్చాలని ఆదేశించారు. రెండున్నర ఏళ్ల క్రితం ఫిబ్రవరి 2022లో ఆయన ప్రారంభించారు. ఐతే ఫంక్షన్ హాల్ నిర్వహణకు అవసరమైన ఫర్నిచర్ లేనందున ఇందులో శుభకార్యాలు చేయడానికి స్థానికులు ఆసక్తి చూపడం లేదు. కొందరు ఫర్నిచర్‌ను అద్దెకు తీసుకుని కొన్ని కార్యాలు జరుపుకున్నారు. నిర్మించిన కొత్తలో పీబీఆర్ యువసేన ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారు. నాయకులు నాలుగైదు శుభకార్యాలు కూడా నిర్వహించారు. ఫర్నిచర్ లేకపోవడం ఒక కారణమైతే, దీని నిర్వహణ బాధ్యత ఎవరికి అప్పజెప్పకపోవడం మరో కారణం. నిర్వహణకు సంబంధించి జీపీ కార్యదర్శి, ఎంపీడీవో, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తే తమ శాఖకు అప్పజెప్పలేదని సమాధానమిచ్చారు. మండల, స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదిస్తే తమకు తెలియదని సమాధానమిచ్చారు. ఐతే రూ.40 లక్షలతో నిర్మించి, ప్రారంభోత్సవం కూడా జరుపుకున్న ఫంక్షన్ హాల్ అంశం రాజుల పైసలు రాళ్ల పాలు అన్న చందంలా ఉందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

కన్నెత్తి చూడటం లేదు..

అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫంక్షన్ హాల్ వైపు కన్నెత్తి చూసే వాళ్లే కరువయ్యారు. దీంతో ఫంక్షన్ హాల్ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారైంది. ఇదే అదనుగా మందుబాబులు ఈ ప్రాంతంలోకి వచ్చి ఎంజాయ్ చేస్తున్నారు అంతటితో ఆగకుండా తాగిన ఖాళీ బాటిళ్లు పగలగొట్టి ఈ ప్రాంతంలో పడవేస్తున్నారు. ఇటీవల ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం– పచ్చదనం నిర్వహించిన కార్యక్రమాన్ని ఈ ప్రాంతంలో చేపడితే పరిసరాలైన బాగుపడేవని స్థానికులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా అధికార యంత్రాంగం మరో రూ.2 లక్షలు వెచ్చించి ఫర్నిచర్ సమకూరిస్తే రూ.40లక్షలతో నిర్మించిన భవనం పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని మండల వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

క్లుప్తంగా

ఉచిత దంత వైద్య శిబిరం

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంపల్లి శ్యామ్ గౌడ్ పుట్టినరోజు సందర్భముగా గ్రామ పంచాయతీ ఆవరణలో భవాని డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య సేవలు అందించిన దాక్టర్లను శ్యామ్ గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిసెరం భూమేష్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు విపుల్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ భరత్ రాజ్ రెడ్డి, నాయకులు సుంకరి నాగరాజు, డీసీసీ డెలిగేట్ సాయన్న, బ్రదర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

లచ్చా గౌడ్ వర్ధంతి

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో వేముల లచ్చా గౌడ్ 17వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల లచ్చా గౌడ్ ట్రస్టు సభ్యులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రస్టు కార్యదర్శి వాసు గౌడ్ మాట్లాడుతూ.. తండ్రి లచ్చా గౌడ్ ఆశయాలను నెరవేర్చడానికి ఆయన కుమారుడు వేముల లింగాగౌడ్ ట్రస్టు స్థాపించి సేవలందిచడం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు పరమేష్ గౌడ్, వేణు గౌడ్, భూమన్న, దత్తు తదితరులు పాల్గొన్నారు.

వీడీసీ నూతన కమిటీ ఎన్నిక

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్ర గ్రామాభివృద్ధి నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుందారపు రమేశ్, ఉపాధ్యక్షుడిగా గుట్ట పక్క రాజుకుమార్, ప్రధాన కార్యదర్శిగా గణేష్, సహాయ కార్యదర్శిగా తొపారం అశోక్, కోశాధికారిగా ఆరేపల్లి సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చెట్ల కొమ్మల తొలగింపు

ఆర్మూర్‌టౌన్: జర్నలిస్టు కాలనీలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు తొలగించారు. ప్రతి ఆదివారం జర్నలిస్టు కాలనీలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వీధి నెంబర్–4లో మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించారు. ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, సభ్యులు కొక్కెర భూమన్న, కమలాకర్, ఎల్‌టీ కుమార్, ఎర్ర భూమయ్య, కొంతం రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవీపేట: మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన చాకలి ఇందిర అనారోగ్యంతో మృతి చెందగా ఆమె అంత్యక్రియలకు ద్యావాడె మాణిక్‌రావ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. నాలుగేళ్ల కిందట మృతురాలికి బైపాస్ సర్జరీ జరిగిందని, ఇంత వరకు సీఎంఆర్ఎఫ్ రాలేదని ట్రస్ట్ వ్యవస్థాపకులు సంజీవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జన చైతన్య వేదిక నాయకులు రాజశేఖర్, పెద్దలు భూంరావ్ తదితతరులు పాల్గొన్నారు.

పర్ణశాల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు

కమ్మర్‌పల్లి: నాగాపూర్‌లోని హన్మాన్ ఆలయంలో పర్ణశాల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరైనట్లు గ్రామస్తులు తెలిపారు. మంజూరు చేయించినందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డిని ఆదివారం గ్రామస్తులు సన్మానించారు. అశోక్, మల్లయ్య, కృష్ణుడు, మల్లయ్య, భాజన్న, శివానంద్, కిషన్, గంగాధర్, పెద్దులు, దిలీప్, బాబురావ్, చందుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా రాజుల కృష్ణ మురళి



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా రాజుల కృష్ణ మురళి ఎన్నికయ్యారు. ఆదివారం సంఘం భవనంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా రాజుల ప్రసాద్, నాయిని అర్జున్, బోగ నితిన్, చిలుక రమేష్, రచ్చ రమేష్, తాటి పాముల కిషన్, బోగ జయశ్రీ, నాయిని రాజమణి, సలహాదారులుగా బోగ సుదర్శన్, రాజుల వివేకానంద్, రాజుల గణేష్‌లను ఎన్నుకున్నారు.

ఉధృతంగా మొండివాగు

రెంజల్(బోధన్): రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నీలా శివారులోని మొండి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. రెంజల్ మండలం నీలా, బోధన్ మండలం కల్దుర్కి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం ఇలాగే వర్షం కురిస్తే పంటపొలాలు పూర్తిగా నీట మునుగుతాయని రైతులు వాపోతున్నారు.



ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా చూస్తా


దేగాంలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి


అయిలాపూర్‌లో కళ్లద్దాలు తొడుగుతూ..

పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. ఆలూర్ మండలం దేగాం, ఆలూర్, ఆర్మూర్ మండలం పిప్రి గ్రామాల్లో ఆదివారం లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పథకం తమకు కూడా రావాలని సంపన్నులు కూడా ఎదురు చూడడం సరైంది కాదన్నారు. అసలైన వారికి పథకాలు చేరినపుడే సంక్షేమ పథకాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆర్మూర్, ఆలూర్ మండలాల బీజేపీ అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, కొత్తూరు గిరీష్, యాదగిరి, హరీష్, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అభినందనీయం

నందిపేట్(ఆర్మూర్): ప్రజలకు లబ్ధి చేకూరేలా వైద్య సేవలు చేయడం అభినందనీయమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. అయిలాపూర్‌లో ఆదివారం సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో కస్పా శ్యామ్ సహకారంతో ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు, యువత వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. బీజేపీ నాయకులు సంజీవ్, రమేష్, శ్యామ్, మల్లేష్, సూర్య ఆరోగ్య సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోధన్‌టౌన్(బోధన్): సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆదివారం నిజామాబాద్‌లోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు. దరఖాస్తు చేసుకున్న పట్టణంలోని ఉద్మీర్‌గల్లీకి చెందిన మూడు బాధిత కుటుంబాలకు చెక్కులను అందించారు. ఉద్మీర్ సాయిలు, శంకర్ పాల్గొన్నారు.



ఎంపీ అర్వింద్ పుట్టిన రోజు వేడుకలు


బోధన్ కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందజేస్తున్న బీజేపీ నేతలు

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కోసి పంచి పెట్టారు. స్థానిక ఆస్పత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. నిరుపేదలకు దుస్తులు అందజేశారు. ఆలయాల్లో ఎంపీ పేరిట ప్రత్యేక పూజలు చేయించారు. – సాక్షి నెట్‌వర్క్


వేల్పూర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు పండ్లు..

శ్రీ కృష్ణాష్టమి వేడుకలు


నృత్యాలు చేస్తున్న శ్రీ భాషిత స్కూల్ చిన్నారులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శ్రీ భాషిత స్కూల్‌లో ఆదివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. అలాగే పాఠశాలలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పోలపల్లి సుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఇస్కాన్(ఆర్మూర్) ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకృష్ణ భగవానుడి దివ్య లీలా ప్రవచనాలను జిల్లా ఇస్కాన్ అధ్యక్షుడు ప్రభుజీలు రామంతరాయ, ఆర్మూర్ ఇస్కాన్ అధ్యక్షుడు ఆదిపురుష్ గోవిందాస్‌లు భక్తులకు వివరించారు. పూజల అనంతరం భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఇస్కాన్ సభ్యులు గంగేశ్వర్ రామదాసు, భరత్, శ్రీకర, కౌశిక్, భక్తులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అటవీ, వన్యప్రాణి సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి సుధాకర్ మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణి సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. వన్యప్రాణులను వేటాడినా, అడవులను నరికినా కఠిన శిక్షలు ఉంటాయని, దీనిపై విద్యార్థులు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయుడు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారం గుట్టకు కల్దుర్కి భక్తుల పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న కల్దుర్కి గ్రామస్తులు, భక్తులు

బోధన్‌రూరల్: శ్రావణ మాసం పురస్కరించుకుని కల్దుర్కి గ్రామం నుంచి భజనమండలి ప్రతినిధులు, భక్తులు మల్లారం గుట్టకు పాదయాత్ర చేపట్టారు. భజనలు చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ బోధన్ పట్టణం, బెల్లాల్, అమ్దాపూర్, ఊట్‌పల్లి, మోస్రా మీదుగా మల్లారం గుట్టకు పాదయాత్ర నిర్వహించారు. భక్తులకు మార్గమధ్యంలోని గ్రామస్తులు పండ్లు, అల్పాహారాలను అందించారు. ఆదివారం సాయంత్రం మల్లారం గ్రామంలోని లింగేశ్వర ఆశ్రమంలో పిట్ల కృష్ణ మహరాజ్‌ను దర్శించుకున్నారు. రాత్రి లింగేశ్వర ఆలయంలోనే నిద్ర చేసి నేడు(సోమవారం) ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకుని అన్నదానం స్వీకరించి పిట్ల కృష్ణ మహరాజ్ ఆశీస్సులు తీసుకుని తిరిగి స్వగ్రామం(కల్దుర్కి) చేరుకుంటామని వారు తెలిపారు.

పరామర్శ



వేల్పూర్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాల్‌రెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో ఆయనను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు బద్దం హరికిషన్, రాజు, వెంకటేశ్‌గౌడ్, తదితరులున్నారు.

బాల్కొండ: బాల్కొండ,ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని పలువురు బాధిత కుటుంబాలను డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కో–ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్‌రెడ్డిలు ఆదివారం వేర్వేరుగా పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీకి రూ.50 వేల చందా


కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్‌కు చెక్కును అందిస్తున్న వీడీసీ ప్రతినిధులు

బోధన్‌రూరల్: శ్రీ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీకి బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ(వీడీసీ) తరపున రూ.50 వేల చందా అందించారు. ఆదివారం పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు(కౌన్సిలర్) శ్రీకాంత్ గౌడ్‌కు వీడీసీ ప్రతినిధులు చెక్కును అందజేశారు. వీడీసీ ప్రతినిధులు రుద్ర సత్యం, సూర్య ప్రకాష్ రెడ్డి, బీర్కూర్ బుజ్జి, కొండ్రు వెంకటి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



భీమ్‌గల్: జాగిర్యాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి వారికి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై, అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, నాయకులున్నారు.

ఏఎంసీ వైస్‌చైర్మన్ దంపతులకు సన్మానం



బోధన్: సాలూర మండలంలోని హున్స గ్రామానికి చెందిన ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్ దంపతులను ఆదివారం వారి నివాసంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిద్రపు అశోక్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో పదవుల్లో అలంకరించాలని అశోక్ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మికం..

వేల్పూర్‌లో గంగపుత్రుల బోనాలు



వేల్పూర్: మండల కేంద్రంలో గంగమ్మతల్లి ఆలయ మూడో వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం గంగపుత్రులు బోనాలు నిర్వహించారు. గంగపుత్ర కాలనీ నుంచి ఆలయం వరకు డప్పువాయిద్యాలు, మంగళహారతులతో బోనాలు తీసుకెళ్లారు. పంచామృతాలతో అభిషేకం, హారతి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదం అందజేశారు. ఆలయ పూజారి జుంబరాతి రాజు, సంఘం అధ్యక్షుడు మగ్గిడి అశోక్, కార్యదర్శి తోపారం అశోక్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.,

మరిగమ్మ ఆలయ వార్షికోత్సవం



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో మరిగమ్మ దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాబూ జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు దేవికి నూతన వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. స్థానికుడు బర్లమధుకర్ అమ్మవారికి పూజలు నిర్వహించి వెండి కిరీటం, కత్తిని సమర్పించారు. ఉత్సవాల్లో విండో చైర్మన్ కూచి సిద్దు, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, తెల్ల రవన్న యువసేన అధ్యక్షుడు రవికుమార్, బీజేపీ బాన్సువాడ కో–కన్వీనర్ గాండ్ల శ్రీనివాస్, హన్మంత్ రావ్ పటేల్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకిసేవ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	డిమోంటి కాలనీ (తెలుగు) - 11.35, వెడ్డింగ్ డైరీస్ (తెలుగు) - 2.40, భీమవరం పీఎస్ పరిధిలో - 5.20, ఏలియన్ : రోములస్ (తెలుగు)- 7.45 స్త్రీ - 2 (హిందీ) - 10. 30
స్కీన్-2 –	ఏలియన్ : రోములస్ (తెలుగు)- 10.15 ఆయ్ (తెలుగు) - 1.00 తంగలాన్ - 4.05 స్త్రీట్-2 (హిందీ) - 07.25 మారుతినగర్ సుబ్రమణ్యం - 10.40
స్కీన్-3 –	యజ్ఞ (తెలుగు) - 10.15 కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.05 డిమోంటి కాలనీ -2 (తెలుగు) - 4.20, 10. 30 ఆయ్ - 7.25
స్క్రీన్-4 –	మారుతినగర్ సుబ్రమణ్యం - 12.55 7.00 రేవ్ (తెలుగు) - 4.05 తంగలాన్ (తెలుగు) - 10.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్) నిజామాబాద్

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్ -2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,100	వెండి (కిలో)	88,900
22 క్యారెట్స్	68,357		

– నిజామాబాద్ బిజినెస్


రెంజల్ శివారులోని మైనార్టీ గురుకుల పాఠశాల

సండే సందడి...

రెంజల్(బోధన్): రెంజల్ శివారులోని తహసీల్ కార్యాలయం చౌరస్తా సండే రోజు సందడిగా మారుతోంది. చౌరస్తాకు చుట్టుపక్కల మైనార్టీ గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాల హాస్టల్ ఉండటంతో వాతావరణం సందడిగా మారుతోంది. పలు ప్రాంతాల నుంచి ఈ పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చూసేందుకు తరలివస్తున్నారు. ఇంటి నుంచి పసందైన భోజనాలు తీసుకువచ్చి పిల్లలతో పాఠశాలల ఆవరణలో వన భోజనాల మాదిరి ఈ ప్రాంతం కనిపిస్తుంది.